క్లుప్తంగా

విస్తృతంగా సేవా కార్యక్రమాలు



నిత్యావసర సరకులు పంపిణీ చేస్తున్న కాకినాడ విజన్ అధ్యక్షురాలు ప్రసూన తదితరులు

కాకినాడ రూరల్: లయన్స్‌క్లబ్ కాకినాడ విజన్ ద్వారా విస్తతంగా సమాజ సేవలను అంది స్తామని క్లబ్ నూతన అధ్యక్షురాలు ఎం.ప్ర సూన పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో ఆదివారం దీర్ఘకాలిక రోగులు, వృద్ధులకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద సేవా సంస్థ లయన్స్ క్లబ్ అన్నారు. న్యాయవాది శ్రీలక్ష్మి, నాగిరెడ్డి లక్ష్మి, లయన్ కె.సూర్యకళ, న్యాయవాది కొమ్మూరి శ్రీనివాసరావు, డాక్టరు కుమార్ యాదవ్, అడబాల రత్నప్రసాద్ పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా లయన్స్ ఎలైట్ కార్యవర్గం



బాధ్యతలు స్వీకరించిన నూతన కార్యవర్గం

బోట్‌క్లబ్: లయన్స్ ఎలైట్ క్లబ్ అధ్యక్షుడిగా ఎస్ వీవీ సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా బీవీ కిషోర్‌కు మార్, కోశాధికారిగా పీవీ రంగారావు ఆది వారం స్థానిక భానుగుడి సెంటర్‌లోని ఒక హోటల్‌లో బాధ్యతలు స్వీకరించారు. క్లబ్ ఉపాధ్యక్షుడిగా పి.మంగరాజు, ఎంఎస్ఆర్‌వీ సత్యనారాయణ, మెంబర్‌షిప్ చైర్‌పర్సన్‌గా మల్లికార్జునరావు, సర్వీస్ చైర్‌పర్సన్‌గా ఆర్ఈ కామరాజు, మార్కెటింగ్ చైర్‌పర్సన్‌గా మాండ లిక శాస్త్రితోపాటు ఇతర డైరెక్టర్‌లు బాధ్యతలు స్వీకరించారు. ముఖ్యఅతిథిగా కాకినాడ సిపోర్టు అధికారి నర్ల మురళీధర్, ఇన్‌స్టలేషన్ అధికారిగా లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ బాదం బాలకృష్ణ పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను సత్కరించారు.

గ్రహణం మొర్రికి ఉచిత శస్త్ర చికిత్సలు



ప్రచార కరపత్రాన్ని విడుదల చేస్తున్న డాక్టర్ నరసింహం

కాకినాడ క్రైం: కాకినాడ జీజీహెచ్‌లో గ్రహణం మొర్రి బాలలకు ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహిం చనున్నట్లు రాష్ట్ర వైద్య విద్యా సంచాలకు డు(డీఎంఈ), ఆర్ఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం తెలిపారు. ముత్తూట్ ఫౌండేషన్, కాకినాడ జీజీహెచ్ సంయుక్త ఆధ్వర్యంలో మిషన్ స్మైల్ పేరుతో నిర్వహిం చనున్న ఈ శస్త్రచికిత్సలు జూలై ఒకటి నుంచి నాలుగవ తేదీ మధ్య నాలుగు రోజుల పాటు జీజీహెచ్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ హేమలతాదేవి పర్యవేక్షణలో ఉచితంగా జరు గుతాయన్నారు. ప్రచార కరపత్రాన్ని డాక్టర్ నరసింహం కాకినాడలోని రంగరాయ వైద్య కళాశాలలో ఆదివారం విడుదల చేశారు. బాధిత బాలలు వారి తల్లిదండ్రులకు ప్రయాణ ఖర్చులు, ఆహార సదుపాయాలు సంస్థ ఉచితంగా కల్పిస్తారని నిర్వాహకులు తెలిపారు. తమ పిల్లలకు గ్రహణం మొర్రి శస్త్ర చికిత్స చేయించాలనుకునే తల్లిదండ్రులు సమీ పంలో ఉన్న ముత్తూట్ ఫిన్ కార్ప్ బ్రాంచ్‌లో లేదా 99853 20492, 99127 08690 నంబ ర్లకు ఫోన్ చేసి తమ పిల్లల పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు.

వినియోగదారుల హక్కుల రక్షణ చట్టంపై అవగాహన

కాకినాడ రూరల్: సర్పవరం జంక్షన్‌లో అడబాల ట్రస్ట్ చైర్మన్ రత్నప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం వినియోగదారుల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర వినియోగదారుల సంఘ సమాఖ్య ఉప కార్యదర్శి, న్యాయవాది కొమ్మూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ నేరుగా వస్తువు కొన్నా లేదా ఆన్‌లైన్ కొన్నా వాటిలో లోటుపాట్లు ఉంటే నష్ట హరిహారం పొందవచ్చన్నారు. వినియోగదారుల రక్షణ కోసం ఉద్యమంలా ప్రచారం చేయా లన్నారు. వినియోగదారుల హక్కులపై అడబాల నేతృత్వంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చడం అభినందనీయమన్నారు. విశ్రాంత ఉపా ధ్యాయులు నిమ్మకాయల వెంకటేశ్వరరావు, డాక్టరు కుమార్‌యాదవ్, రాజా పాల్గొన్నారు.

ఆమె వైద్యానికి సహకరించడం లేదు

కాకినాడ క్రైం: జీజీహెచ్‌లో నిరశన కొనసాగిస్తున్న ఆరుద్ర, ఆమె కుమార్తె సాయి లక్ష్మి వైద్యానికి ఏ మాత్రం సహకరించడంలేదని సూపరింటెండెంట్ డాక్టర్ హేమలతాదేవి ఆదివారం రాత్రి కలెక్టర్ కృ తిక శుక్లాకు లేఖ రాశారు. డీసీఎస్ఆర్ఎంవో డాక్టర్ అనితతో కలిసి ఆరుద్రను ఆర్ఐసీయూలో కలిసి వైద్యానికి సహకరించాలని కోరినా ఆమె ససేమిరా అనడంతో ఈ లేఖ రాశారు.

నర్తనలో ఖండాంతర కీర్తి

- కూచిపూడి నాట్యంలో రాణిస్తున్న సౌమ్యరేఖ
- జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శనలు



నృత్య ప్రదర్శన చేస్తోన్న సౌమ్యరేఖ

కాకినాడ కల్చరల్: కూచిపూడి నాట్య ప్రదర్శనలను ఇస్తున్న కాకినాడకు చెందిన నర్తకీమణి చంద్రపు సౌమ్యరేఖ అనేక పురస్కారాలతో కాకినాడకు పేరు తెస్తోంది. ఈమె తల్లిదండ్రులు మధుమతి, రాఘ వరావు. వీరు చిన్నప్పుడు తమ కూతురు సౌమ్య రేఖకు నాట్యంపై గల ఆసక్తి గమనించి కాకినాడకు చెందిన కూచిపూడి నాట్యాచారి కె.కృష్ణకుమార్ వద్ద చేర్పించారు. ఆయన వద్ద నాట్యంలో మెళకువలు నేర్చుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయి వేదికల లోపై కూచిపూడి నృత్య ప్రదర్శనలు చేసి ఔరా అనిపించుకోవడమే కాకుండా కాకినాడ ఖ్యాతిని ఖండాంతర వ్యాప్తి చేస్తోంది. ఈమె ఎంబీఏ చేసిం ది. మంచి ఉద్యోగ అవకాశాలు వచ్చినప్పటికీ నాట్యంపై ఉన్న ప్రేమతో తాను నాట్యంలో రాణిం చడమే కాకుండా మరింత మంది విద్యార్థులకు కూచిపూడి నాట్యం నేర్పుతోంది. తన జీవితం నాట్యానికే పూర్తిగా అంకితమని చెబుతోంది. ప్రతిభ గలిగి పేదరికం కారణంగా నాట్యం నేర్చు కొనే అవకాశం లేనివారికి ఉచితంగా నాట్యం నేర్పించి వారిని నాట్యంలో తీర్చిదిద్దుతానని అం టోంది. తన ప్రాణం కన్నా ఎక్కువగా నాట్యాన్ని ప్రేమిస్తానని చెబుతోంది. ఎన్నో నాట్య ప్రదర్శనలు చేసింది. సుమారుగా 25కు పైగా పురస్కారాలు పొందింది. ఐసీఎండీఏ చెన్నై సంస్థ ఆన్‌లైన్‌లో నిర్వ హించిన అంతర్జాతీయ నృత్యపోటీలలో పదకొండు దేశాల నుంచి 600 మంది నర్తకీమణులు పోటీ చేయగా సౌమ్యరేఖ ప్రథమ బహుమతి పొంది గోల్డ్ మెడల్ సాధించడమే కాకుండా నాట్యశిరో మణి పురస్కారం పొందింది.



నాట్యశిరోమణి పురస్కారం స్వీకరిస్తూ..



నాట్యమయూరి పురస్కారం అందుకుంటూ..

పురస్కారాలు

సింగపూర్ తెలుగు సమాజం నుంచి నాట్యవిపంచి, దుబాయ్, మలేషియాలోను గ్లోబల్ పీస్ ఆర్గనైజే షన్ నుంచి ఉతమ నర్తకి, శ్రీలంకలో త్యాగరాజ చారిటబుల్ ట్రస్టు నుంచి నాట్యారాయంచ, హైద రాబాద్ ఇంటర్నేషనల్ రీసెర్చ్ సెంటర్ నుంచి నాట్యమయూరి, చెన్నై త్యాగయ్య టీవీ నుంచి నాట్యప్రియ, ఏలూరు లోని ఐసీఎండీఏ సంస్థ నుం చి నాట్యశిఖామణి, కూచిపూడి గ్రామంలోని కళా క్షేత్రం ప్రాంగణంలో నాట్యశిరోమణి పురస్కారా లతో సత్కారాలు పొందింది. నందినాటకోత్సవ ప్రారంభోత్సవాలలో నృత్య ప్రదర్శనలు చేసింది. విశాఖలో నేవీ డే ఉత్సవాల్లో ప్రదర్శనలు చేసింది. ఎం.వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఉండగా ఆయన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన తెలుగు ఇంటి సంక్రాంతి వైభవం కార్యక్రమంలో నృత్య ప్రదర్శ నలు చేసి మెప్పించింది. తానా వారు విజయవా డలోని కేఎల్ యూనివర్సిటీలో నిర్వహించిన కల్చ రల్ ఫెస్టివల్‌లో నృత్యప్రదర్శన చేసి ప్రేక్షకుల మన్న నలు పొందింది. గత నెల ఫిబ్రవరిలో తంజావూ ర్‌లో జరిగిన అంతర్జాతీయ నృత్యోత్సవంలో ప్రద ర్శన చేసింది. పద్మభూషణ్ మంగళంపల్లి బాలము రళీకృష్ణ, ఢిల్లీ రవిశంకర్ గురూజీ, విశాఖపట్నం లోని స్వరూపానందేంద్ర సరస్వతీ తదితర ప్రము ఖుల చేతుల మీదుగా సత్కారాలు అందుకొంది.

> **గురువుకు రుణపడి ఉంటా**
>
> నాలో ప్రతిభను వెలికి తీసి ప్రపంచానికి పరిచయం చేసిన గురువు కె.కృష్ణకుమార్‌కు ఎంతో రుణ పడి ఉంటాను. నృత్యంలో మెళకువలు నేర్పించి అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శనలు చేసే స్థాయికి తీసుకెళ్లినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను.
>
> – చంద్రపు సౌమ్యరేఖ, నర్తకీమణి, కాకినాడ

నేడు డయల్ యువర్ కమిషనర్

కాకినాడ: ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ మహేష్‌కుమార్ రావి రాల చెప్పారు. జగనన్నకు చెబుదాం కార్యక్ర మంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తు న్నామన్నారు. నిర్దీత సమయంలో ప్రజలు 91334 43734 నంబర్‌కు డయల్ చేసి సమస్యలు తెలియజేయవచ్చునన్నారు. అనంతరం స్పందన కార్యక్రమం యథావి ధిగా కొనసాగుతుందని కమిషనర్ పేర్కొన్నారు.

జగనన్న విద్యాకానుక అందజేతకు ఏర్పాట్లు

కాకినాడ సిటీ: నేడు ఆరంభం కానున్న విద్యాసంవత్సరం విద్యార్థులకు జగనన్న విద్యా కానుకగా అన్ని రకాల వస్తువులు సమ కూర్చేందుకు జిల్లా విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది. దీనిలో భాగంగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు సోమవారం తూరంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుక–4 నియోజకవర్గ స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. విద్యార్థులకు విద్యాకానుకగా ఆరు రకాల వస్తువులు అందజేయనున్నారు. రెండు జతల యూనిఫారాలు, ఒక సెట్ నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఒక జత షూ, రెండు జతల సాక్సులు, బెల్టు, బ్యాగు ఉన్న కిట్లు పంపిణీ చేస్తారు.

సూర్యారావుపేటలోనే పట్టాలు ఇస్తాం

- స్పష్టం చేసిన ఎమ్మెల్యే కన్నబాబు
- లే అవుట్ కోసం చదును చేసిన స్థలం పరిశీలన



లే అవుట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు

కాకినాడ రూరల్: మండలంలోని మత్స్యకార గ్రామం సూర్యారావుపేట పేదలకు ఆ గ్రామం లోనే పట్టాలు ఇస్తామని ఎమ్మెల్యే కురసాల కన్న బాబు తేల్చి చెప్పారు. గ్రామంలో ఇళ్లు లేని పేదలు సుమారు 220 మంది వరకు ఉన్నారు. గతంలో గుడిసెల్లో ఉన్న వారికి స్థలం చదును చేసి పక్కాగా లే అవుట్‌గా చేసి అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అయితే ఇదే స్థలం మీదుగా ఇం డియన్ నేవీకి సంబంధించి నావల్ రోడ్డు, భారత మాల రోడ్డు వెళుతుండడంతో పట్టాలు కొందరికే ఇచ్చే అవకాశం ఏర్పడింది. గ్రామంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి పట్టాలను అందించాలనే దృఢ సంకల్పంతో ఉన్న ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అధికారులతో కలిసి ఆదివారం సూర్యారావుపేట లే అవుట్‌ను సందర్శించారు. అక్కడ అందుబాటులో ఉన్న స్థలాన్ని పరిశీలించి, పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలం కూడా అభివృద్ధి చేయాలని తహసీల్దార్ మురార్జీని ఆదేశించారు. గ్రామస్తులతో మాట్లాడారు. ఇళ్ల పట్టాలను త్వరలో ఇస్తామని, ప్రతి ఒక్కరూ ఇళ్లు నిర్మించుకో వాలన్నారు. కాకినాడ రూరల్‌లోని బీచ్‌ను ఆనుకుని ఉన్న సూర్యారావుపేట నుంచి భారత మాల రోడ్డు వెళుతున్నందున ఈ స్థలం చాలా విలువైనదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పట్టా స్థలాన్ని ఆస్తిగా ఉంచుకుని సొంతంగా ఇళ్లు నిర్మించుకోవా లన్నారు. కార్యక్రమంలో అధికారులతో పాటు గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుడు సూరాడ రాజు పాల్గొన్నారు.

మండిన సన్‌డే



నిర్మానుష్యంగా రామారావుపేట రోడ్డు

- కాకినాడలో 42.5 డిగ్రీల ఉష్ణోగ్రత
- అల్లాడిపోయిన ప్రజలు
- మూడు రోజులుగా 40 డిగ్రీల పైనే నమోదు

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): నింగి నుంచి నిప్పుల ఉప్పెన కురిసినట్టు.. చండప్రచండంగా చెలరేగిపో యిన మార్తాండుడి ధాటికి నగర ప్రజలు అల్లాడిపో యారు. ఉదయం 9 గంటల నుంచే భానుడు ప్రతాపం చూపాడు. ఇంట్లో ఉండి ఫ్యాన్ వేసుకున్నా గాలి వేడిగా రావడంతో జనం ఉక్కిరిబిక్కిరైపో యారు. ఆదివారం సెలవు కావడంతో బయటకు వెళ్దామనుకున్న వారు తీవ్రంగా వీచిన వడగాలులతో హడలెత్తారు. నిత్యం రద్దీగా ఉండే రహదారులు కర్ఫ్యూ విధించినట్టు మారిపోయాయి. సాయంత్రం ఆరు గంటలు దాటినా వేడి గాలులు తగ్గకపోవడం తో జనం బయటకు వచ్చేందుకు సాహసించలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వచ్చిన వారు శీతల పానీయాల సెంటర్ల వద్ద సేద తీరారు. నగరం లో మూడు రోజులుగా 40 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శుక్రవారం 43.2, శనివారం 41.9, ఆదివారం 42.2 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో రెండు రోజులు ఇవే పరిస్థితులు కొనసాగనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.



జన సంచారం లేక వెలవెలబోతున్న కాకినాడ గాంధీనగర్ రహదారి

గ్రంథాలయాలకు ఆదరణ ఎప్పటికీ తగ్గదు

జిల్లా పరిషత్ సీఈఓ సత్యనారాయణ

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): గ్రంథాలయా లకు ఆదరణ ఎప్పటికీ తగ్గదని, సాంకేతిక ఎంత అభివృద్ధి చెందినా వాటి ప్రాబల్యం అలాగే ఉం టుందని జిల్లా పరిషత్ సీఈఓ ఎన్‌వీవీ సత్యనా రాయణ పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ఆదివారం ముగిసింది. ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం ముందు నుంచి గ్రంథాలయ ఉద్యమం కొన సాగిందని, ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా గ్రంథాలయాలు ఏర్పడ్డయన్నారు. ఒక మంచి పుస్తకం వందమంది స్నేహితులతో సమానమని, గ్రంథాలయాల బాట పట్టేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి దూలం పద్మ వెంక న్నబాబు మాట్లాడుతూ ఇటీవలే జిల్లాలో ఉన్న అన్ని గ్రంథాలయాలకు దాదాపు కోటి రూపా యల నిధులతో పుస్తకాలు కొనుగోలు చేసి పం పిణీ చేశామని, విద్యార్థులకు, కాంపిటేటివ్ పోటీ పరీక్షలకు, ఇలా అన్ని వర్గాలకు ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉంచామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రంథాలయాల్లో 35 రోజుల పాటు వివిధ అంశాలపై అవగాహనతో పాటు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించామని, విశేష స్పందన వచ్చిందన్నారు. సెట్రాజ్ సీఈఓ ఎస్.కే.ఇమ్రాన్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వీఎల్ఎస్‌వీ ప్రసాద్, గ్రంథాలయ ఉప అధికారి వెంకటేశ్వరరావు, గ్రంథాలయ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు తుమ్మలపల్లి జయ కృష్ణ, ములంపాక శ్రీనివాసరావు, శ్రావ్య, కుమార్, కిషోర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ సత్యనారాయణ

ముగిసిన ప్రపంచ పర్యావరణ వారోత్సవాలు

కాకినాడ సిటీ: జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావ రణ వారోత్సవాలు ఈ నెల 5న మొదలై ఆదివారం ముగిశాయి. ముగింపు ఉత్సవాలను కాకినాడ జిల్లా యూటీఎఫ్ హోంలో నిర్వహించారు. పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల యువజన సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.త్రిమూర్తులు అధ్యక్షతన నిర్వహించారు. పర్యావరణ–జన విజ్ఞాన వేదిక దృ క్కోణం అనే అంశాన్ని పూర్వపు రాష్ట్ర అధ్యక్షుడు చల్లా రవికుమార్ వివరించారు. అనంతరం ప్రపం చ పర్యావరణ దినోత్సవ వాల్ పోస్టర్‌ను ఆవిష్క రించారు. ఘంటసాల చైతన్యవేదిక, జనవిజ్ఞాన వేదిక సంయుక్తంగా పర్యావరణ పరిరక్షణ కార్య క్రమం ప్రకటించి బ్యానర్ ప్రదర్శించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.మురళి, రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, రాష్ట్ర పర్యావరణ కమిటీ కన్వీనర్ కేవీవీ సత్యనారాయణ, రాష్ట్ర యూత్ కమిటీ కన్వీ నర్ టి.సురేష్, కాకినాడ జిల్లా గౌరవాధ్యక్షుడు వి. సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు జీఎ స్‌హెచ్‌పీ వర్మ, మండపేట, కోనసీమ, కాట్రేనికోన, గొల్లప్రోలు తదితర ప్రాంతాలను నుంచి యువ కులు పాల్గొన్నారు.



వాల్ పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న నాయకులు

సంకురాత్రి చంద్రశేఖర్‌కు సన్మానం

కాకినాడ కల్చరల్: స్థానిక ఎస్ఎఫ్‌సీఎల్ రోడ్డులోని సత్కళావాహిని భక్తిరస సంగీత సంస్థ ఆడిటోరి యంలో సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సంకురాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎస్.చంద్రశేఖర్‌కు సన్మానం చేశారు. సంకురాత్రి ఫౌండేషన్ కాకినాడ ఖ్యాతిని విశ్వ వ్యాప్తి చేస్తోందని సంగీత సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ ఈవీ కృ ష్ణమాచార్యులు అన్నారు. పద్మశ్రీ అవార్డు మరింత బాధ్యత పెంచిందని సన్మాన గ్రహీత ఎస్.చంద్రశే ఖర్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వ రావు, న్యాయవాది జీవీ కృష్ణప్రకాష్, సంస్థ అధ్య క్షుడు గోపాల నర్సరాజు, కార్యదర్శి కలగ శివరాణి, రాయవరపు సత్యభామా కళావేదిక వ్యవస్థాపకు రాలు రాయవరపు సత్యభామా, తురగా సూర్యారావు, నమఃశివాయ పాల్గొన్నారు.



చంద్రశేఖర్‌ను సత్కరిస్తున్న డాక్టర్ కృష్ణమాచార్యులు తదితరులు

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే ద్వారంపూడి
- గడప గడపకూ మన ప్రభుత్వం

కాకినాడ: నాలుగేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సం క్షేమాన్నిచూసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ప్రజలను కోరారు. స్థానిక జగన్నాథపురం 17వ డివిజన్ ఎ సచి వాలయం పరిధిలో ఆదివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ద్వారంపూడి నాయకులు, అధికారులతో కలిసి ఇం టింటికీ వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమ స్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని సత్వ రమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు జగన్నా థపురం ప్రాంతవాసులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. త్వరలోనే వీరందరికీ ఇళ్ల నిర్మాణాలు కూడా చేపట్టేందుకు చర్యలు తీసుకుం టామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో ఎంతో సంతృప్తి ఉం టుందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనా దక్షత వల్ల ప్రజాప్రతినిధులుగా పనిచేసే అవకాశం దక్కడం గర్వంగా ఉందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకి నాడ నగర అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, ఎమ్మె ల్సీ అభ్యర్థి కర్రిపద్మశ్రీ, మాజీ డిప్యూటీ మేయర్లు చోడిపల్లి సత్యప్రసాద్, మీసాల ఉదయ్‌కుమార్, పసుపులేటి వెంకటలక్ష్మి, పలువురు మాజీ కార్పొరే టర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి

హజ్ యాత్రికులకు సీఎం జగన్ ప్రోత్సాహకం

రాష్ట్ర వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ బషీరుద్దీన్

కాకినాడ: పెరిగిన హజ్‌యాత్ర ఖర్చును దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముస్లింలకు రూ.80వేల చొప్పున ప్రభుత్వపరంగా ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని రాష్ట్ర వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ బషీరుద్దీన్ చెప్పారు. రాష్ట్ర నుంచి హజ్ యాత్రకు వెళ్తున్న 1,800 మందికి రూ.14.50 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశారన్నారు. కాకినాడ నుంచి హజ్‌యాత్రకు వెళ్తున్న ముస్లింలకు ఆదివారం స్థానిక పెద్దమసీదు వద్ద వీడ్కోలు పలికి ఘనంగా సత్కరించారు. వక్ఫ్‌బోర్డు డైరెక్టర్, వైఎస్సార్ సీపీ మైనార్టీసెల్ ప్రాంతీయ సమన్వయకర్త బషీరుద్దీన్ వీరిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూలేని విధంగా సీఎం జగన్ హజ్ యాత్రీకులను ప్రోత్సహిస్తూ తీసుకున్న నిర్ణయం ముస్లింలకు ఎంతో సంతోషాన్ని కలిగిం చిందన్నారు. హజ్‌యాత్ర సందర్భంగా ఇక్కడి నుం చి వెళ్తున్న ముస్లింలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కోసం దువా చేస్తామన్నారు. రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌసలాజ మ్‌తోపాటు ఇతర మైనార్టీ సెల్ ప్రతినిధులంతా రాయితీ కోసం కృషి చేశారన్నారు. వక్ఫ్‌బోర్డు అధ్య క్షుడు రెహ్మన్‌ఖాన్, ప్రభుత్వ ఖ్వాజీ గౌస్‌మోహిద్దీన్, సీరత్‌కమిటీ సభ్యులు నదీముల్లాఖాన్ దుర్రానీ, స్థానిక నాయకులు మున్నా, బహదూర్, వివిధ మసీదుల ఇమామ్‌లు పాల్గొన్నారు.



సత్కారం పొందిన హజ్ యాత్రికులు

‘గౌతమీ తీరం’ కథాసంపుటి పరిచయ సభ



పుస్తక పరిచయ సభలో పాల్గొన్న జానకీరామ్‌చౌదరి తదితరులు

కాకినాడ కల్చరల్: స్థానిక శాస్త్రి కళాపీఠంలో సాహితీ స్రవంతి నగరశాఖ ఆధ్వర్యంలో పి.రత్నాకర్ రచించిన ‘గౌతమీ తీరం’ కథాసంపుటి పుస్తక పరిచయ సభ సాహితీవేత్త డాక్టర్ జోస్యుల కృష్ణబాబు అధ్యక్షతన ఆదివారం జరిగింది. సంపుటిలోని కథలన్నీ గోదావరి నది చుట్టూ అల్లుకొని ఉన్నాయని నగరశాఖ అధ్య క్షుడు మార్ని జానకీరామ్ చౌదరి అన్నారు. గనారా, డాక్టర్ కాళ్ళకూరి శైలజ పాల్గొన్నారు.

యువత ఆరోగ్యంగా ఉండాలి

కాకినాడ రూరల్: యువత శారీరక మానసిక, సామాజిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం కలిగి ఉండాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల్లోని బ్రహ్మకుమారీస్ సబ్ సెం టర్ల ఇన్‌చార్జి రాజయోగిని బీకే రజని దీదీ పిలుపునిచ్చారు. బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో జీ 20 సదస్సుకు మద్దతుగా కాకినాడ జిల్లాలోని సర్పవరం జంక్షన్ నుంచి నగరంలోని వివేకానంద పార్కు వరకు ఆదివారం ఉదయం ర్యాలీ నిర్వ హించారు. అనంతరం వివేకానంద పార్కులో యువతకు స్ఫూర్తిని ఇచ్చేలా ఆమె ప్రసంగించారు. సబ్ లెఫ్టినెంట్ పాండురంగారావు, మున్సిపల్ హెల్త్ ఆఫీసరు డాక్టరు పృథ్వీచరణ్, బల్వాన్ సింగ్, ఎస్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.